క్లుప్తంగా

ఇరుముడి పూజలు



శ్రీశైలం వెళ్లేందుకు సిద్ధమైన మాలధారులు

సిద్దవటం : మాధవరం–1 గ్రామానికి చెందిన శివ మాలధారులు శనివారం స్వామి వారి ఇరుముడి పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సిద్దవటం మండలంలోని మాధవరం–1లో వెలసిన మంగళ గౌరి సమేత అమరలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం తెల్లవారుజామున మాధవరం –1, పరిసర గ్రామాలకు చెందిన శివ మాలధారులు నెల రోజుల పాటు కఠోర దీక్ష, నిష్ఠతో దీక్ష బూని స్వామివారికి పూజలు నిర్వహించారు. దీక్షను విరమించడానికి ఇరుముడి కట్టుకొని శ్రీశైల క్షేత్రానికి బయలుదేరారు.

ఇంటర్వ్యూ



ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్న డిక్సన్ ప్రతినిధులు

సిద్దవటం : మాధవరం–1 గ్రామ శివారులో ఉన్న శ్రీ కనకదుర్గ కల్యాణ మండపంలో శనివారం ఏబీఎల్ డిక్సన్ టెక్నాలజీస్‌లో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలను నిర్వహించామని కంపెనీ సర్వీసెస్ మేనేజర్ వినోద్‌కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కొప్పర్తి సెజ్ డిక్సన్ కంపెనీ సీసీ కెమెరాల తయారీ విభాగంలో పని చేసేందుకు ఈ ఇంటర్వ్యూను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో 265 మంది హాజరయ్యారని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి సదుద్దేశంతో ఏపీఐఐసీ అడ్వైజర్ రాజోలి వీరారెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరిపామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, వైస్ ఎంపీపీ నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఏకుల రాజేశ్వరరెడ్డి, సర్పంచ్ మేరువ బాలాజీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ గోపాలస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.వి.సుబ్బయ్య, తుర్రా ప్రతాప్, రావుల సుబ్బారెడ్డి, వెంకట్, నాగరాజ శర్మ, నిరుద్యోగులు పాల్గొన్నారు.


డీఎస్పీ కార్యాలయం మార్పు

రాజంపేట : రాజంపేట ఎంపీఐ కార్యాలయం వెనుకవైపు ఉన్న ఉద్యానవన శాఖ భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో రాజంపేట ఎస్‌డీపీఓ కార్యాలయాన్ని మారుస్తున్నట్టు డీఎస్పీ చైతన్య తెలిపారు. ప్రస్తుతం రాజంపేట – రాయచోటి రోడ్డులో ఎస్‌పీడీఓ కార్యాలయం ఉండేదన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

టాయిలెట్స్ ఏర్పాటయ్యాకే..

లక్కిరెడ్డిపల్లె : టాయిలెట్స్ ఏర్పాటు చేసిన తరువాతనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిని శనివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కలిసి లక్కిరెడ్డిపల్లె ప్రాథమిక, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రెడ్డన్న, సుబ్బారెడ్డిలు విన్నవించారు. రెండు పాఠశాలలో 287 మంది విద్యార్థులు ఉన్నారని, పాఠశాలలకు తక్షణమే టాయిలెట్స్‌తోపాటు ప్రహరీని ఏర్పాటు చేసి ఆ తరువాత రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని వారు కోరారు. టాయిలెట్స్ లేకపోతే విద్యార్థినీ విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎమ్మెల్యేకు తెలియజేశారు.


సిద్దవటం రేంజ్‌లో కూంబింగ్



కూంబింగ్ నిర్వహిస్తున్న అటవీ సిబ్బంది

సిద్దవటం : సిద్దవటం రేంజ్‌లో గత రెండు రోజులుగా కూంబింగ్ నిర్వహించామని రేంజర్ బి. కళావతి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం ఆమె సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో మాట్లాడుతూ కడప డీఎఫ్‌ఓ ఆదేశాల మేరకు సిద్దవటం రేంజ్‌లోని సిద్దవటం, గొల్లపల్లి, రోళ్లబోడు, మద్దూరు , కొండూరు, బీట్ల లోని ముఖ్యమైన రస్తాలు, కాలిబాటలు, వాటర్ పాయింట్స్, ప్రదేశాల్లో కూంబింగ్ నిర్వహించామన్నారు. ఎక్కడా కూడా స్మగ్లర్ల ఆనవాళ్లు కనిపించలేదని ఆమె అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, ఎఫ్ఎస్‌ఓ సురేష్‌బాబు, ఎఫ్ఆర్‌ఓ విశ్వనాథ్‌రెడ్డి, బంగ్లాబావి బేస్‌క్యాంపు సిబ్బంది, కలివికోడి బేస్ క్యాంపు సిబ్బంది, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



చెక్కును అందిస్తున్న ఉప సర్పంచ్ శివసాయి

రైల్వేకోడూరు అర్బన్ : మండలంలోని సింగిరివారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి ఉప సర్పంచ్ తోట శివసాయి శనివారం గ్రామస్తులకు స్థానిక కార్యాలయంలో రూ. లక్ష విరాళాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో రామాలయ నిర్మాణం పూర్తిచేసి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. రామాలయ కమిటీ సభ్యులు, నిర్మాణకర్తలు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

కొత్తపల్లె మెప్మా భవనం ప్రారంభంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి అర్బన్ : మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం జగనన్న ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని కొత్తపల్లెలో రూ.9 లక్షలతో మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించిన మెప్మా సీఆర్‌పీ భవనం మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, కౌన్సిలర్లతో కలసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తపల్లె ప్రాంతంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు డ్వాక్రా మహిళల కోసం సభా భవనం కావాలని కోరడంతో మున్సిపల్ నిధులు రూ.9 లక్షలతో ఈ భవనాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతానికిపైగా పూర్తిచేసి మాటతప్పని నేతగా సీఎం వైఎస్ జగన్ పేరొందారన్నారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా పార్టీ వెబ్‌సైట్‌లో మేనిఫెస్టోను సైతం తీసేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు. ఇప్పుడేమో భవిష్యత్తుకు గ్యారంటీ, అవి చేస్తాం.. ఇవి చేస్తామంటూ చంద్రబాబు తిరిగి ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. అయితే చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ ఫలాలు ఇంటింటికి చేరుతున్నాయన్నారు.

కొత్తప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

పట్టణంలోని కొత్తపల్లె ప్రాంతం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించినట్లు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే రూ. 2 కోట్ల నిధులకు పైగా ఖర్చుచేసి సిమెంట్ రోడ్లను నిర్మించామన్నారు. త్వరలో మరో కోటి రూపాయలతో మరిన్ని రోడ్లను నిర్మిస్తామన్నారు. పాత మున్సిపల్ కార్యాలయం స్థలంలో 15 లక్షల మిలియన్ లీటర్ల సామర్థ్యంతో నీటి ట్యాంకును నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతం వారి కోసం యూహెచ్‌సీని ప్రారంభించామని, అలానే పాఠశాలలను అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కృషి, పట్టుదలతో మున్సిపాలిటీ అన్ని విధాల అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రజావసరాలకు తగ్గట్టుగా ఎమ్మెల్యే అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారన్నారు. వైఎస్ఆర్‌సీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్‌ఖాన్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం ఏర్పాటుతో రాయచోటి రూపురేఖలు మారాయన్నారు. జాతీయ రహదారి మధ్యలో జాతీయ నాయకుల విగ్రహాల ఏర్పాటుకు శ్రీకాంత్‌రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొలిమి హరూన్‌బాషా, అల్తాఫ్, సుగవాసి ఈశ్వర్, అయ్యవారు రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నేతలు ఎస్‌పీఎస్ రిజ్వాన్, ఫయాజ్ అహమ్మద్, శ్యామ్‌కుమార్, హజరత్ ఖాదర్‌వలీ, జావీద్, అమీర్, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, ఆర్ఐ మల్లికార్జున, మెప్మా అధికారి అబ్బాస్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో శాంతియుత సమాజం



భానుమూర్తిశర్మ పాదయాత్ర బృందానికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే మేడా

రాజంపేట టౌన్ : మనిషిలో ఆధ్యాత్మిక భావాలు కలిగినప్పుడే సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొంటుందని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి తెలిపారు. ప్రముఖ పురోహితులు దేవరకొండ భానుమూర్తిశర్మ శనివారం మండలంలోని చెర్లోపల్లె కోదండరామాలయం నుంచి తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర ఊటుకూరు శివారులోని అశోక్ గార్డెన్స్‌కు చేరుకోగానే ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి భానుమూర్తిశర్మ భక్తబృందానికి ఘనస్వాగతం పలికారు. అనంతరం భక్తులకు ఎమ్మెల్యే అల్పాహారం ఏర్పాటు చేశారు. మేడా మాట్లాడుతూ భానుమూర్తి శర్మ 31వ సారి పాదయాత్ర ద్వారా తిరుమలకు చేరుకొని స్వామివారిని దర్శించుకుంటుండటం చాలా గొప్ప విషయమని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పసుపులేటి సుధాకర్, వైఎస్సార్‌సీపీ వివిధ విభాగాల కన్వీనర్లు హస్తవరం ఉమామహేశ్వర్‌రెడ్డి, మిర్యాల సురేఖ, బి.నాగరాజులు పాల్గొన్నారు.

పాదయాత్ర బృందానికి అన్నదానం

పుల్లంపేట : రాజంపేట హస్తవరం చెర్లోపల్లి కోదండ రామాలయం నుంచి దేవరకొండ భానుమూర్తి శర్మ మహాపాదయాత్రకు సంఘీభావంగా రాజంపేటకు చెందిన మారుతీ ఫర్నీచర్స్ యజమాని ఎస్.విజయ భాస్కర్ రాజు మండల పరిధిలోని రెడ్డిపల్లె చెరువుకట్టపై కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం వద్ద మధ్యాహ్నం భోజన వసతి కల్పించారు.

ఘనంగా పుట్టినరోజు వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల

రైల్వేకోడూరు : పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి, సాక్షి దినపత్రిక చైర్‌పర్సన్ వైఎస్ భారతీరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి వైఎస్ భారతికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, చెవ్వు శ్రీనివాసులరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు వైఎస్ అన్వర్‌బాషా, సీడీ నాగేంద్ర, కొరెడ్డి సిద్దయ్య, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, సీహెచ్.రమేష్, బండారు మల్లికార్జున, పర్వత విజయకుమార్‌రెడ్డి, గునిశెట్టి రమేష్, రాజేంద్ర, రాజగోపాల్, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కిట్ల అందజేత

సిద్దవటం : ఆడుదాం ఆంధ్రా క్రీడలకు సంబంధించిన సామగ్రిని ఆయా గ్రామ సచివాలయాలకు పంపిణీ చేసినట్లు ఈఓపీఆర్‌డీ బి.పులిరామ్‌సింగ్ తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ డిశంబర్ 15వ తేదీ నుంచి ఆడుదాం ఆంధ్రా క్రీడలైన కబడ్డీ, క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖోఖో ఆటలు జరుగుతాయన్నారు. క్రీడల్లో పాల్గొనేందుకు మండలంలోని ఆయా గ్రామ సచివాలయాల్లో క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ఇందుకు సంబంధించిన సామగ్రిని పంపిణీ చేశామని ఆయన అన్నారు.

వైభవంగా రాజగోపుర మహోత్సవాలు



ఎమ్మెల్యే చేత హోమం నిర్వహిస్తున్న రుత్వికలు

రాయచోటి టౌన్ : రాయచోటి శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి వారి దక్షిణ రాజగోపుర మహోత్సవాలలో భాగంగా శనివారం కొనసాగాయి. మూడు రోజులు మహోత్సవాల నిర్వహణ భాగంగా శనివారం ఆలయ పాలక మండలి అధ్యక్షురాలు పొలంరెడ్డి విజయ, ఆలయ ఈఓ డివి రమణారెడ్డిల ఆధ్వర్యంలో వేదపండితులు ఉదయం గణపతి పూజతో ప్రారంభించారు. ఆవాహన దేవతా మండపారాధనలు నిర్వహించారు. అనంతరం రుత్వికలు హోమాలు నిర్వహించారు. అలాగే కలశ జలాధివాసం నిర్వహించారు. సాయంత్రం షోడశోపచార పూజలు నిర్వహించిన తరువాత జపాలు నిర్వహించారు. చివల్లో క్షీరదివాసం నిర్వహించారు. ఈ పూజలలో స్థానిక భక్తులతో పాటు కన్నడ భక్తులు విశేషంగా పాల్గొన్నారు. కాగా హోమ పూజల్లో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన్ను ఘనంగా సన్మానించారు.

సెమీ క్రిస్మస్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రేమ, శాంతి, సంతోషాలకు చిహ్నం క్రిస్మస్ అని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని మదనపల్లె రోడ్డులోని ఏసీసీ చర్చి గ్రౌండ్‌లో రాయచోటి పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీస్తు జననం మానవాళికి శుభకరమన్నారు. క్రీస్తు బోధనలను అందరూ ఆచరించాలని సూచించారు. క్రిస్టియన్ల సమస్యల పరిష్కారానికి ఎంపీ మిథున్‌రెడ్డితో కలసి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అనంతరం ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు ఫయాజ్ అహమ్మద్‌లు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు విజయ్, డేవిడ్ చాయ్, ప్రభుదాస్, సునీల్, వర్మ రాజు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

అంతరాల అంతమే 'సమరసత' లక్ష్యం



మాట్లాడుతున్న ప్రచారకులు జయచంద్రస్వామి

సంబేపల్లె : సమాజంలో ఉన్న అంతరాలను అంతం చేయడమే సమరసత సేవా ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ శ్రీధర్ రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ గుహేశ్వరి పసుపతినాథ ఆలయంలో హిందూ ధార్మిక సమ్మేళనం కార్యక్రమాన్ని సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమ్మేళనంలో జిల్లా కన్వీనర్ శ్రీధర్ రాజు, జిల్లా సహ సాంస్కృతిక ప్రముఖ్ హరినాథ్‌లు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మత మార్పిడులు ప్రమాదస్థాయిలో ఉన్నాయన్నారు. వీటిని అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మతం మారిన వారు తిరిగి మన హిందూ మతంలోకి వచ్చేలా ప్రేరణ ఇవ్వాలన్నారు. సమరసత ఫౌండేషన్ ద్వారా గ్రామాలలో ఆలయాలను టీటీడీ, ఇతర ధార్మిక సంస్థల సహాయ సహకారాలతో నిర్మిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం భగవద్గీత ప్రచారకులు జయచంద్ర స్వామి మాట్లాడుతూ నేటి సమాజానికి భగవద్గీత దిక్సూచి వంటిదన్నారు. భగవద్గీత పారాయణం, భగవంతుని చేరుకునేందుకు సరళమైన మార్గం గురించి తెలియజేశారు. తదుపరి గీతలోని కొన్ని శ్లోకాలను పాడి సభికులకు అర్థాన్ని వివరించారు. అంతకుముందు భజన బృందాలచే మండల కేంద్రంలో నగర సంకీర్తన, అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో వెంకటరమణ, సుబ్బారెడ్డి, ధర్మ ప్రచారకులు రాజశేఖర్, భాస్కర్ రెడ్డి, భజన బృందాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలుగు మహాసభలకు ఆహ్వానం



ఆహ్వానపత్రం అందుకుంటున్న వెంకటరమణ

నందలూరు(రాజంపేట) : ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 2024, జనవరి 5, 6, 7వ తేదీలలో జరిగే రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలకు మండలంలోని నాగిరెడ్డిపల్లె జెడ్పీహెచ్ఎస్ తెలుగు ఉపాధ్యాయుడు గంగనపల్లి వెంకటరమణ ఆహ్వానం అందుకున్నారు. నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో శనివారం జరిగిన రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్‌యూపీపీ) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సంఘం అధ్యక్షులు ఎం.సంపత్ కృష్ణ, ప్రచార కార్యదర్శి ఎం.రవిచంద్ర కుమార్, పూర్వాధ్యక్షుడు తుమ్మల గిరిరాజ్‌లు మహాసభలకు ఆహ్వానం పలుకుతూ ఆహ్వాన పత్రాన్ని అందించారు. కాగా రాజమహేంద్రవరంలోని గోదావరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో అంతర్జాతీయ తెలుగు మహాసభలు జరుగనున్నాయి.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోండి



వికసిత్ భారత్‌లో పాల్గొన్న సాయిలోకేష్

లక్కిరెడ్డిపల్లె : రాష్ట్రంలోని అర్హులందరూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్ పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లెలోని రెడ్డివారిపల్లిలో సర్పంచ్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన సాయిలోకేష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి, మౌలిక వసతులు ప్రజలకు చేరువయ్యే దిశగా మోడీ గ్యారంటీ వాహనం ద్వారా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పేరుతో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రం అందిస్తున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో బీజేపీ రాయచోటి నియోజకవర్గ కో–కన్వీనర్ నిర్మల్ కుమార్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు శివప్రసాద్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేయండి



కిట్లను అందజేస్తున్న ఎంపీపీ సి.నాగమ్మ

ఓబులవారిపల్లె : ఆడుదాం ఆంధ్రా పోటీలలో క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ సి.నాగమ్మ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నాగమ్మ, ఎంపీడీఓ విజయారావులు ఆడుదాం ఆంధ్రా క్రీడా సామగ్రిని సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గ్రామాలలో ఉన్న క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం క్రికెట్, బాడ్మింటన్ కిట్లు, షటిల్ రాకెట్లను సచివాలయ సిబ్బందికి అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది రవి, పంచాయతీ కార్యదర్శులు బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

11న మండల సమావేశం

లక్కిరెడ్డిపల్లె : ఈనెల 11న మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు లక్కిరెడ్డిపల్లె ఎంపీడీఓ వెంకటరమణారెడ్డి తెలియజేశారు. సమావేశానికి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కో–ఆప్షన్ సభ్యులు, అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



వైద్య శిబిర ప్రాంగణాన్ని సందర్శిస్తున్న కొరముట్ల

ఓబులవారిపల్లె : శంకర నేత్రాలయ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో హోండా మేనేజింగ్ డైరెక్టర్ మల్లు ప్రసాద్ రెడ్డి నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ముక్కవారిపల్లిలోని టీటీడీ కళ్యాణ మండపంలో దివంగత మల్లు వెంకటసుబ్బారెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించే వైద్య శిబిరం ప్రాంగణాన్ని ప్రభుత్వవిప్ కొరముట్ల సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పేదలకు ఉచితంగా కంటి పొరకు సంబంధించి వైద్యంతో పాటు శస్త్ర చికిత్సలు నిర్వహించడం హర్షనీయమన్నారు. ఆదివారం నుంచి శనివారం వరకు వారం రోజులపాటు నిర్వహించే ఈ శిబిరంలో శంకర నేత్రాలయ, చెన్నై వారు ఉచిత వైద్య సేవలు అందించనున్నారని వారన్నారు. కార్యక్రమంలో పీఏస్ రామసుబ్బారెడ్డి, రైల్వేకోడూరు వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో పలు కేసుల పరిష్కారం



రైల్వేకోడూరు అర్బన్: లోక్ అదాలత్‌లో జడ్జీ ప్రియదర్శిని



రాయచోటి టౌన్: లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జడ్జీలు



నందలూరు లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న జడ్జీ కె.లత

నందలూరు(రాజంపేట) : నందలూరు కోర్టులో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 625 కేసులకు శాశ్వత పరిష్కారం లభించిందని జూనియర్ సివిల్ జడ్జీ కె.లత అన్నారు. సివిల్ కేసుల్లో రూ.21,16308, క్రిమినల్ కేసులు రూ.87,200లను ఫిర్యాదుదారులకు అందజేశామన్నారు. పీఎల్‌పీ కేసులలో రూ.1,87,500, బ్యాంక్ పీఎల్‌పీ కేసులలో రూ.1,50,000 లబ్ధిదారులకు లాభం చేకూరిందన్నారు. ఇతర క్రిమినల్ కేసులలో రూ.2,31,500 ప్రభుత్వ ఖాతాకు జమ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏపీపీ ఉమారాణి (నందలూరు), ఏపీపీ రెహానా రసూల్ (రాజంపేట), నందలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి నరసింహులు, లోక్ అదాలత్ సభ్యుడు ఫైజుల్లాఖాన్ లోడి, ఏపీపీ షమీ, న్యాయవాదులు నాయనపల్లె అనుదీప్, సుబ్బరామయ్య, మీనా, మోహన్, షేక్, కోర్టు కానిస్టేబుల్ పీఎస్ శ్రీనువాసులు, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

136 కేసుల పరిష్కారం

రాయచోటి టౌన్ : జాతీయ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు న్యాయం జరిగే విధంగా న్యాయమూర్తులు తీర్పులిచ్చారు. శనివారం రాయచోటి కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. లోక్ అదాలత్‌ను నాలుగు విభాగాలుగా విభజించి ఆయా కోర్టుల ద్వారా కక్షిదారులకు న్యాయం జరిగే విధంగా నిర్ణయాలు తీసుకున్నారు. వీటిలో జిల్లా 5వ అదనపు న్యాయమూర్తి కృష్ణన్ కుట్టి ఆధ్వర్యంలో 24 కేసులను పరిష్కరించారు. అలాగే ఫిర్యాదుదారులకు రూ.1,17,73,000లు అందించి న్యాయం జరిగే విధంగా తీర్పు చెప్పారు. అలాగే ప్రిన్సిపల్ జూనియర్ సెకెండ్ క్లాస్ సివిల్ జడ్జీ మహ్మద్ ఇర్షాద్ ఫాతిమా ఆధ్వర్యంలో 30 కేసులను పరిష్కరించారు. ఈ కేసుల ద్వారా కక్షిదారులకు రూ.14,25,500లు అందించారు. అలాగే అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ 3వ బెంచ్ న్యాయమూర్తి డాక్టర్ కె. శారద ఆధ్వర్యంలో మొత్తం 81 కేసులను పరిష్కరించారు. ఈ కేసుల ద్వారా రూ.51,34,650లు అందించారు. ఇలా మొత్తం 136 కేసులను పరిష్కరించి రూ.1,83,33,150లు అందించారు. ఈ కేసులలో బ్యాంక్, రోడ్డు ప్రమాదాలు, సివిల్ సెటిల్‌మెంట్లు, బకాయిలు వంటి అన్నీ పరిష్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

264 కేసులు పరిష్కారం

సిద్దవటం: జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 264 కేసులు పరిష్కరించామని సిద్దవటం కోర్టు జూనియర్ సివిల్ జడ్జీ శ్రీనివాస కళ్యాణ్ అన్నారు. సిద్దవటం కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దవటం, అట్లూరు, ఒంటిమిట్ట పోలీసుస్టేషన్‌ల పరిధిలోని క్రిమినల్ కేసులు 19, సివిల్ కేసులు 3, చెక్ బౌన్స్ కేసులు 1, బ్యాంకు లోన్ కేసులు 2, ప్రీ లిటిగేషన్ కేసులు 4, ఎక్సైజ్ కేసులు 1, ఓపెన్ మద్యం డ్రింకింగ్ కేసులు 57, సమ్మర్ ట్రైల్ కేసులు 177 కలిపి మొత్తం 264 కేసులను పరిష్కరించామని అన్నారు. వీటి ద్వారా మొత్తం రూ. 21,25,473 వచ్చిందన్నారు. క్షణికావేశంలో జరిగే ఘర్షణలకు గ్రామ పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలే తప్ప, పోలీసు స్టేషన్‌ల వరకు వెళ్లకూడదన్నారు. కోర్టులకు వెళితే అక్కడ విచారణలు పూర్తయిన తరువాతనే తీర్పు ఉంటుందన్నారు. లోక్ అదాలత్ తీర్పులపై అపీళ్లు ఎక్కడా చెల్లవన్నారు. కార్యక్రమంలో సిద్దవటం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.వెంకటరత్నం, కార్యదర్శి రామదాసు, కోశాధికారి సి.వి.సుబ్బారెడ్డి, న్యాయవాదులు సుధామణి, అబ్దుల్ రౌఫ్, శివరామ్, మండల లీగల్ సర్వీసెస్ సభ్యులు, పోలీసులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు అర్బన్ : పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో పలు కేసులు పరిష్కారమయ్యాయి. జూనియర్ సివిల్ కోర్టు జడ్జీ అంజనీ ప్రియదర్శిని ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో కోడూరు, ఓబులవారిపల్లె మండలాలకు సంబంధించినటువంటి పలు సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్ వంటి 89 కేసులను పరిష్కరించారు. అలాగే రూ.39,59,495 లక్షలు వివిధ కేసులలో కక్షిదారులకు అందేలా చేశారు. అలాగే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రైల్వేకోడూరుకు సంబంధించి ఆరు కేసులను పరిష్కరించారు. జడ్జీ మాట్లాడుతూ పలు కేసులలో ఇరువురు అవగాహనతో రాజీపడడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో సీఐ మధుసూదన్ రెడ్డి, ఎస్ఐలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

రాజంపేటలో..

రాజంపేట : రాజంపేట కోర్టులో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. జడ్జీ లత నేతృత్వంలో 755 కేసులకు శాశ్వత పరిష్కారం లభించింది. సివిల్ కేసులో రూ.1,25,398, క్రిమినల్ కేసులలో రూ.1,03,9500 ఫిర్యాదుదారులకు అందజేశారు. ఇతర క్రిమినల్ కేసుల్లో రూ.31,710 గవర్నమెంట్ ఖాతాకు జమచేయించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజమార్గం

లక్కిరెడ్డిపల్లె : రాజీ మార్గమే రాజమార్గమని లక్కిరెడ్డిపల్లి సివిల్ కోర్టు జడ్జీ ఫైజున్నీసా పేర్కొన్నారు. శనివారం స్థానిక లక్కిరెడ్డిపల్లి సివిల్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో 49 కేసులు పరిష్కారమయ్యాయని, మొండి బకాయిలు రూ.49,24,180 లక్షలు వసూలయ్యాయని కోర్టు వర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో న్యాయవాదులు ఎంఎల్ రామచంద్రారెడ్డి, చెన్న కృష్ణయ్య, బాలాజీ రెడ్డి, ఎస్ఐ మల్లికార్జున రెడ్డి, కొండారెడ్డి, శివకుమార్, రామాపురం, గాలివీడు పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవారి కల్యాణం



కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న పండితులు

గాలివీడు : మండల కేంద్రంలోని శెట్టివారిపల్లెలో గురుస్వామి గంగిశెట్టి కుమారుడు నాగరాజు స్వగృహంలో శ్రీవారి కల్యాణోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. తిరుపతి గోవిందు భజన మండలి ఆధ్వర్యంలో గురుస్వామి అవిలా కృష్ణదాస్ సారథ్యంలో కార్యక్రమం కనుల పండువగా సాగింది. మాలదారులు, గ్రామస్తులతో కలిసి పెద్దఎత్తున్న అన్నమయ్య కీర్తనలతో స్తుతించారు. భక్తులకు అన్నప్రసాదాలను అందించారు.

23న మున్నార్‌కు..

మదనపల్లె సిటీ : కేరళలోని మున్నార్‌కు ఈనెల 23న ప్రత్యేక స్పెషల్ బస్సు నడుపుతున్నట్లు ఆర్టీసీ–2 డిపో మేనేజర్ ఆర్‌సీ నిరంజన్ తెలిపారు. 23న రాత్రి మదనపల్లెలో బయలుదేరి మున్నార్‌లోని ప్రదేశాలు, రవికులం నేషనల్ పార్కు, ఈషా టెంపుల్, లేజర్ షో చూపించడం జరుగుతుందన్నారు. టిక్కెట్లు ముందుగా బుక్ చేసుకోవాలన్నారు. టిక్కెట్టు ధర రూ.2500 చెల్లించాలన్నారు. వివరాలకు 9959225677, 9160186645 సంప్రదించాలన్నారు.